# కాకోరి రైలు దోపిడీ ఘటన జరిగిన సంవత్సరం?



**వివరణాత్మక సమాధానాలతో**
**(అన్ని రకాల పోటీ పరీక్షలకు ఉపయుక్తం)**

**1. గ్యాలంట్రీ అవార్డులకు (శౌర్య పురస్కారాలు) సంబంధించి కింది ప్రకటనలను పరిగణించండి:**
1. 'అశోక చక్ర' అనేది శత్రువుల సమక్షంలో ప్రదర్శించిన అసాధారణమైన ధైర్యసాహసాల కోసం అందించే అత్యున్నత సైనిక అలంకరణ.
2. కీర్తి చక్ర, శౌర్యచక్ర శాంతికాలపు శౌర్య పురస్కారాలు.
3. గ్యాలంట్రీ అవార్డులు సంవత్సరానికి ఒకసారి మాత్రమే, రిపబ్లిక్ డే సందర్భంగా ప్రకటించబడతాయి.
**పైన ఇచ్చిన స్టేట్‌మెంట్లలో సరైనది/సరైనవి?**
ఎ) 1 బి) 2 సి) 1, 3 డి) 2, 3
**సమాధానం: బి**

**వివరణ:**
- **స్టేట్‌మెంట్-1 సరైనది కాదు:** పరమవీర చక్ర' అనేది శత్రువుల సమక్షంలో ప్రదర్శించిన అసాధారణమైన ధైర్యసాహసాల చర్యలకు ఇచ్చే అత్యున్నత సైనిక అలంకారం. అశోకచక్ర' అనేది అత్యున్నత శాంతికాల సైనిక అలంకరణ.
- **స్టేట్‌మెంట్-2 సరైనది:** కీర్తి చక్ర', శౌర్య చక్ర' శాంతికాలపు శౌర్య పురస్కారాలు.
- **స్టేట్‌మెంట్-3 సరైనది కాదు:** గ్యాలంట్రీ అవార్డులను సంవత్సరానికి ఒకసారి కాదు, రెండుసార్లు ప్రకటిస్తారు - గణతంత్ర దినోత్సవం, స్వాతంత్ర్య దినోత్సవం.
- పరమవీర చక్ర, అశోక చక్ర, మహావీర చక్ర, కీర్తి చక్ర, వీర చక్ర, శౌర్య చక్ర ఈ అవార్డుల ప్రాధాన్యతా క్రమం.

**యుద్ధకాల అత్యున్నత శౌర్య పురస్కారాలు:**
**పరమ వీరచక్ర:** ఇది భూమిపైన సముద్రంలో లేదా ఆకాశంలో యుద్ధ సమయంలో విశిష్టమైన పరాక్రమాలను ప్రదర్శించినందుకు అందించే భారతదేశ అత్యున్నత సైనిక అలంకరణ.
**మహా వీరచక్ర:** భూమిపై సముద్రంలో లేదా ఆకాశంలో శత్రువుల సమక్షంలో ప్రదర్శించిన ప్రస్ఫుటమైన శౌర్య చర్యలకు అందించే రెండో అత్యున్నత శౌర్య పురస్కారం.
**వీరచక్ర:** పరమ వీరచక్ర, మహావీరచక్ర తర్వాత ఇది దేశంలోని మూడో అత్యున్నత యుద్ధకాల శౌర్య పురస్కారం.

**శాంతికాలపు అత్యున్నత గ్యాలంట్రీ అవార్డులు**
**అశోక చక్ర:** ఇది శౌర్యం, సాహసోపేతమైన చర్య లేదా త్యాగం కోసం శాంతి సమయంలో అందించే అత్యున్నత సైనిక పురస్కారం.
- ఇది చాలా ప్రస్ఫుటమైన ధైర్యసాహసాలు (శత్రు సమక్షంలో కాకుండా) లేదా స్వీయ త్యాగం కొన్ని చర్యలకు ప్రధానం చేయబడుతుంది.

**కీర్తిచక్ర:** ఇది రెండో అత్యున్నత శాంతికాల శౌర్య పురస్కారం, యుద్ధ రంగానికి దూరంగా ఉన్న శౌర్యం, సాహసోపేతమైన చర్య లేదా ఆత్మబలిదానాల కోసం ప్రదానం చేస్తారు.
**శౌర్య చక్ర:** అసాధారణమైన శౌర్యాన్ని ప్రదర్శించినందుకు సాయుధ దళాల సిబ్బందికి ఇది అందించబడుతుంది.

**2. దేశంలో ప్రాచీన భాష హోదాకు సంబంధించి, కింది ప్రకటనలను పరిగణించండి.**
1. దేశంలో ప్రస్తుతం ప్రాచీన భాష హోదాను కలిగి ఉన్న ఆరు భాషల్లో హిందీ ఒకటి.
2. ప్రాచీన భాషా హోదా కోసం ఒక ప్రమాణం ఏమిటంటే, ఆ భాషలో ప్రాచీన సాహిత్యం ఒక గొప్ప భాగంగా ఉండాలి.
**కింది స్టేట్‌మెంట్లలో సరైనది/సరైనవి?**
ఎ) 1 బి) 2
సి) 1, 2 రెండూ డి) పైవేవీ కాదు
**సమాధానం: బి**

**వివరణ:** భారత రాజ్యాంగంలోని ఎనిమిదో షెడ్యూల్, భారత రిపబ్లిక్ అధికారిక భాషలను గురించి పేర్కొంటుంది.
- భారత రాజ్యాంగంలోని XVII భాగం ఆర్టికల్ 343 నుంచి 351 వరకు అధికారిక భాషల గురించి వివరిస్తుంది.

**స్టేట్‌మెంట్-1 సరైనది కాదు:** హిందీకి ప్రాచీన భాష హోదా లభించలేదు. భారతదేశంలోని ప్రాచీన భాషలు మొత్తం పదకొండు. తమిళం, సంస్కృతం, తెలుగు, కన్నడ, మలయాళం, ఒడియా, మరాఠీ, పాళీ, ప్రాకృతం, అస్సామీ, బెంగాలీ.
**స్టేట్‌మెంట్-2 సరైనది:** ప్రాచీన భాషా హోదా కోసం ఒక ప్రమాణం ఏమిటంటే, ఆ భాషలో ప్రాచీన సాహిత్యం ఒక గొప్ప భాగంగా ఉండాలి.
- 2004లో తమిళం, 2005లో సంస్కృతం, 2008లో కన్నడం, 2008లో తెలుగు, 2013లో మలయాళం, 2014లో ఒడియా భాషలను ప్రాచీన భాషలుగా ప్రకటించారు. అన్ని ప్రాచీన భాషలు రాజ్యాంగంలోని ఎనిమిదవ షెడ్యూల్‌లో జాబితా చేయబడ్డాయి.

**గమనిక :** కేంద్ర క్యాబినెట్ 2024 అక్టోబరులో మరాఠీ, పాళీ/ప్రాకృతం, అస్సామీ, బెంగాలీ భాషలకు ప్రాచీన భాషల హోదాను కల్పించినది. ఈ ఆమోదంతో ప్రాచీన భాషా హోదాను కలిగి ఉన్న భాషల సంఖ్య పదకొండు (11)కు చేరింది.

**ప్రస్తుతం రాజ్యాంగంలోని ఎనిమిదో షెడ్యూల్‌లో ఉన్న 22 భాషలు:** అస్సామీ, బెంగాలీ, గుజరాతీ, హిందీ, కన్నడ, కశ్మీరీ, కొంకణి, మలయాళం, మణిపురి, మరాఠీ, నేపాలీ, ఒడియా, పంజాబీ, సంస్కృతం, సింధీ, తమిళం, తెలుగు, ఉర్దూ, బోడో, సంతాలి, మైథిలి, డోగ్రి.
- వీటిలో 14 భాషలను రాజ్యాంగంలో మొదట చేర్చారు. తదనంతరం, 1967లో సింధీని చేర్చారు. కొంకణి, మణిపురి, నేపాలీ భాషలను 1992లో చేర్చారు. బోడో, డోగ్రి, మైథిలి, సంతాలి భాషలు 92వ సవరణ చట్టం ద్వారా 2003లో చేర్చారు.

**3. వరల్డ్ హెరిటేజ్ కమిటీకి సంబంధించి కింది ప్రకటనలను పరిశీలించండి:**
1. 2024 సంవత్సరంలో, భారతదేశం తొలిసారి ప్రపంచ వారసత్వ కమిటీ సమావేశానికి ఆతిథ్యం ఇస్తుంది.
2. 46వ వరల్డ్ హెరిటేజ్ కమిటీ సమావేశం లోగో ప్రపంచ వారసత్వ ప్రదేశం మహాబలిపురం నుంచి ప్రేరణ పొందింది.
**పైన ఇచ్చిన స్టేట్‌మెంట్లలో ఏది సరైనది/సరైనవి?**
ఎ) 1 బి) 2
సి) 1, 2 రెండూ డి) 1 లేదా 2 కాదు
**సమాధానం: ఎ**

**వివరణ:** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 2024, జూలై 21న న్యూఢిల్లీలోని భారత్ మండపంలో వరల్డ్ హెరిటేజ్ కమిటీ (ప్రపంచ వారసత్వ కమిటీ) 46వ సమావేశాన్ని ప్రారంభించారు.
- భారతదేశం తొలిసారి వరల్డ్ హెరిటేజ్ కమిటీ సమావేశానికి ఆతిథ్యం ఇస్తుంది.
- వరల్డ్ హెరిటేజ్ కమిటీ ఏటా సమావేశమవుతుంది. ప్రపంచ వారసత్వానికి సంబంధించి అన్ని విషయాలను చర్చించటం, ప్రపంచ వారసత్వ జాబితాలో లిఖించబడే ప్రదేశాలను నిర్ణయించడం దీని బాధ్యత.
- 46వ వరల్డ్ హెరిటేజ్ కమిటీ సమావేశం లోగో ప్రపంచ వారసత్వ ప్రదేశం హంపి నుంచి ప్రేరణ పొందింది.

**లోగో ట్యాగ్‌లైన్** "May our Glory Grow". అంటే 'మన కీర్తి వృద్ధి చెందును గాక' అని అర్థం.

4. అతను రాఖీ ఉత్సవ్‌ను ప్రారంభించాడు, అక్కడ హిందూ, ముస్లిం వర్గాల ప్రజలు ఒకరి మణికట్టు మీద మరొకరు రంగుల దారాలను కట్టుకున్నారు. భయంకరమైన జలియన్‌వాలాబాగ్ మారణకాండకు నిరసనగా అతను తన నైట్‌హుడ్‌ని త్యజించాడు.
**పైన వివరించబడినది కింది వ్యక్తుల్లో ఎవరి గురించి?**
ఎ) ఫిరోజ్‌షా మెహతా
బి) రవీంద్రనాథ్ ఠాగూర్
సి) దాదాభాయ్ నౌరోజీ
డి) బాలగంగాధర్ తిలక్ **సమాధానం: బి**

**వివరణ: రవీంద్రనాథ్ ఠాగూర్**
- అతను 1941, ఆగస్టు నెల 7వ తేదీన 80 ఏళ్ల వయసులో కన్నుమూశారు.
- సాహిత్యంలో నోబెల్ బహుమతిని గెలుచుకున్న మొదటి యూరోపియనేతర కవి. 1913లో గీతాంజలి కవితా సంకలనం ఆంగ్ల అనువాదానికి నోబెల్ లభించింది.
- రెండు దేశాలకు జాతీయ గీతాన్ని రాసిన అరుదైన గౌరవం ఠాగూర్‌కు దక్కింది. అవి భారత దేశ జాతీయ గీతం జనగణమన', బంగ్లాదేశ్ 'అమర్ సోనార్ బంగ్లా'.
- అతను బెంగాల్‌ను మత ప్రాతిపదికన విభజించాలనే బ్రిటిష్ వైస్రాయ్ కర్జన్ నిర్ణయానికి వ్యతిరేకంగా నిరసనకు నాయకత్వం వహించాడు. హిందువులు, ముస్లింలు పరస్పరం సామరస్యాన్ని, సంఘీభావాన్ని వ్యక్తం చేయడానికి ఒకరి మణికట్టుపై మరొకరు రాఖీలు కట్టుకోవాలని కోరారు.
- భయంకరమైన జలియన్ వాలాబాగ్ మారణకాండకు అతను నిరసనగా తన 'నైట్ హుడ్'ను త్యజించాడు.

**5. కింది ఏ ప్రదేశంలో మహాత్మా గాంధీ 'డూ ఆర్ డై' అనే పిలుపునిచ్చాడు?**
ఎ) దండి, గుజరాత్
బి) ఆగాఖాన్ ప్యాలెస్, పుణె
సి) ముంబైలోని గ్వాలియర్ ట్యాంక్ మైదాన్
డి) సబర్మతి ఆశ్రమం, అహ్మదాబాద్
**సమాధానం: సి**

**వివరణ:** 1942, ఆగస్టు 8న ముంబైలోని గ్వాలియర్ ట్యాంక్ మైదానంలో గాంధీజీ 'డూ ఆర్ డై' అంటూ తన ప్రసిద్ధ పిలుపునిచ్చాడు.

**క్విట్ ఇండియా ఉద్యమం ఎలా సాగింది?**
- **ఆగస్ట్ ఆఫర్:**1942, ఆగస్ట్‌లో భారతీయులను శాంతింపజేసే ప్రయత్నంలో వైస్రాయ్ ఆగస్టు ఆఫర్‌ను జారీ చేశారు. అయితే కాంగ్రెస్, ముస్లిం లీగ్ రెండూ దాన్ని తిరస్కరించాయి. బ్రిటిష్ పాలన పట్ల అసంతృప్తి తీవ్రమైంది.
- **గాంధీజీ పిలుపు:** వార్ధాలో జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో, వ్యక్తిగత శాసనోల్లంఘనకు సంబంధించిన తన ప్రణాళికను గాంధీజీ వెల్లడించారు.
- **సత్యాగ్రహం:** సత్యం, అహింసాత్మక ప్రతిఘటన ఆయుధం-బ్రిటీష్ అధికారాన్ని సవాలు చేసే సాధనంగా మరోసారి ప్రజాదరణ పొందింది.
- ఆలిండియా కాంగ్రెస్ కమిటీ భారతదేశం నుంచి క్రమబద్ధమైన బ్రిటిష్ ఉపసంహరణను డిమాండ్ చేసింది. ఇలా క్విట్ ఇండియా ఉద్యమం ఆవిర్భవించింది.

**6. భారతదేశ చరిత్రకు సంబంధించి కింది వాటిని పరిగణించండి:**
1. రామ్ ప్రసాద్ బిస్మిల్
2. అష్ఫాఖుల్లా ఖాన్ 3. రాజేంద్ర లాహిరి
- 1925 నాటి కాకోరి రైలు చర్యతో పైన పేర్కొన్న వ్యక్తుల్లో ఎంతమందికి సంబంధం ఉంది?
ఎ) ఒకరికి బి) ఇద్దరికి
సి) ముగ్గురికి డి) ఎవరూ కాదు
**జవాబు: సి**

**వివరణ:** ఇటీవల, ఉత్తరప్రదేశ్ పభుత్వం కాకోరి రైలు దోపిడీ 100వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని లక్నోలో 'కాకోరి రైలు యాక్షన్' శతాబ్ది ఉత్సవాన్ని ప్రారంభించింది. యువతకు, పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించింది.
- 1925, ఆగస్ట్‌లో లక్నో సమీపంలోని కాకోరి వద్ద జరిగిన రైలు దోపిడీ హిందుస్థాన్ రిపబ్లికన్ అసోసియేషన్ (HRA) మొదటి ప్రధాన చర్య.
- నంబర్-8, డౌన్ రైలు, షాజహాన్‌పూర్, లక్నో మధ్య ప్రయాణించే రైలు, ప్రయాణికులతో పాటుగా, భారతీయుల నుంచి వసూలు చేసిన పన్నులతో కూడిన ట్రెజరీ సంచులను కూడా రవాణా చేస్తుంది. ఇది బ్రిటిష్ ప్రభుత్వ ఖజానా కోసం రవాణా చేసేవారు.
- దీనికి రామ్ ప్రసాద్ బిస్మిల్, అష్ఫాఖుల్లా ఖాన్ నాయకత్వం వహించారు. వారు వలసవాద దోపిడీకి సంబంధించి ఈ కదిలే చిహ్నాన్ని అడ్డుకోవాలని నిర్ణయించుకున్నారు.
- రైలు కాకోరిని సమీపించగానే రాజేంద్ర లాహిరి ఎమర్జెన్సీ చైన్‌ని లాగి లోకోమోటివ్‌ను ఆపివేసి తమ స్వదేశీయులకు చెందినదని వారు విశ్వసించిన వాటిని మాత్రమే దోచుకున్నారు - దాదాపు 8000.

**7. కింది వాటిలో అరబిందో సాహిత్య రచనలు ఏవి?**
1. ది లైఫ్ డివైన్
2. ది ఆర్కిటిక్ హోమ్ ఇన్ ది వేదాస్
3. సింథసిస్ ఆఫ్ యోగా
4. శ్రీమద్ భగవద్గీత రహస్యం
**దిగువ ఇచ్చిన కోడ్‌ని ఉపయోగించి సరైన సమాధానాన్ని ఎంచుకోండి.**
ఎ) 1, 2 , 3 బి) 1, 3
సి) 2, 3, 4 డి) 1, 2, 3, 4
**సమాధానం: బి**

**వివరణ:** అరబిందో సాహిత్య రచనలు
- **ది లైఫ్ డివైన్:** ఇది సమగ్ర యోగా తాత్విక అంశానికి సంబంధించినది.
- **సింథసిస్ ఆఫ్ యోగా :** యోగా సూత్రాలు, పద్ధతులను వివరిస్తుంది.
- **సావిత్రి:** ఎ లెజెండ్ అండ్ ఎ సింబల్, యాన్ ఎపిక్ పోయెమ్.

**లోకమాన్య తిలక్ సాహిత్య రచనలు**
- అతను ది ఓరియన్ లేదా రీసెర్చెస్ ఇన్ ది యాంటిక్విటీ ఆఫ్ ది వేదాస్ (1893), ది ఆర్కిటిక్ హోమ్ ఇన్ వేదాస్ (1903) లను ప్రచురించాడు.
- మాండలే జైలులో, వారు హిందువుల అత్యంత పవిత్రమైన గ్రంథం అసలైన వివరణ అయిన శ్రీమద్ భగవద్గీత రహస్యాన్ని రచించారు.

**8. కింది భారతీయ నగరాలను పరిగణించండి:**
1. కోల్‌కతా 2. ముంబై
3. చెన్నై 4. న్యూఢిల్లీ 5. వారణాసి
- **యునెస్కో క్రియేటివ్ సిటీస్ నెట్‌వర్క్ (UCCN)లో, పైన పేర్కొన్న ఎన్ని నగరాలు చేర్చబడ్డాయి?**
ఎ) రెండు బి) మూడు
సి) నాలుగు డి) మొత్తం ఐదు
**సమాధానం: బి**

**వివరణ:** ఇటీవల, ఉత్తర కేరళలోని కోజికోడ్, యునెస్కో 'సిటీ ఆఫ్ లిటరేచర్'గా అధికారికంగా ప్రకటించబడింది.
- యునెస్కో క్రియేటివ్ సిటీస్ నెట్‌వర్క్ (UCCN) - స్థిరమైన పట్టణాభివృద్ధికి, సృజనాత్మకతను ఒక వ్యూహాత్మక అంశంగా గుర్తించిన నగరాల మధ్య సహకారాన్ని ప్రోత్సహించడానికి ఇది 2004లో ప్రారంభించబడింది.
- ఇది ఇప్పుడు వందకు పైగా దేశాల్లోని 350 నగరాలను ఈ జాబితాలో చేర్చింది.
- 2014లో యునెస్కో 'సిటీ ఆఫ్ లిటరేచర్' బిరుదుతో సత్కరించిన మొదటి నగరం ప్రేగ్.
- కోజికోడ్ కంటే ముందు, యునెస్కో గ్వాలియర్, ముంబై, చెన్నై, హైదరాబాద్, వారణాసి, జైపూర్, శ్రీనగర్‌ను క్రియేటివ్ సిటీస్ నెట్‌వర్క్ (UCCN) జాబితాలో చేర్చింది.
- ప్రస్తుతం కోల్‌కతా, న్యూఢిల్లీ UCCNగా జాబితా చేయలేదు.

కె.భాస్కర్ గుప్తా
హైదరాబాద్



## విద్య, ఉద్యోగ సమాచారం

### ఈఎస్ఈ-2025
**ఇంజినీరింగ్ సర్వీసెస్ ఎగ్జామినేషన్ (ఈఎస్ఈ)-2025 నోటిఫికేషన్‌ను యూపీఎస్సీ విడుదల చేసింది.**
- యూపీఎస్సీ-ఇంజినీరింగ్ సర్వీసెస్ ఎగ్జామినేషన్ (ఈఎస్ఈ)-2025
- **విభాగాలు:** సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్, ఈసీఈ
- **మొత్తం ఖాళీలు:** 457
- **అర్హతలు,** ఎంపిక తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** నవంబర్ 22
- **వెబ్‌సైట్:** https://upsc.gov.in

### బీహెచ్ఈఎల్‌లో..
**భారత్ హెవీ ఎలక్ట్రికల్ లిమిటెడ్ (బీహెచ్ఈఎల్)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**
- **మొత్తం ఖాళీలు:** 50
- **పోస్టులు:** వెల్డర్
- **అర్హతలు:** ఐటీఐ ఉత్తీర్ణత
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** అక్టోబర్ 31
- **వెబ్‌సైట్:** https://www.bhel.com

### కోస్ట్‌గార్డ్‌లో...
**ఇండియన్ కోస్ట్‌గార్డ్ (ఈస్ట్ రీజియన్)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**
- **మొత్తం ఖాళీలు:** 12
- **పోస్టులు:** ఇంజిన్ డ్రైవర్, లస్కర్, డ్రాఫ్ట్స్‌మ్యాన్, ఎలక్ట్రికల్ ఫిట్టర్ తదితరాలు
- **దరఖాస్తు:** ఆఫ్‌లైన్‌లో
- **చివరితేదీ:** నవంబర్ 25
- **వెబ్‌సైట్:**https://indiancoastguard.gov.in

### ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

**పోటీ పరీక్షల ప్రత్యేకం**
- గ్రూప్స్ ప్రత్యేకం : సైన్స్ అండ్ టెక్నాలజీ, చరిత్ర బిట్స్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# ఉస్మాన్ సాగర్ నిర్మాణానికి పట్టిన కాలం?

**పోటీ పరీక్షల ప్రత్యేకం**
**చరిత్ర బిట్స్**

### అక్టోబర్ 16 తరువాయి..

**255. మొదటి సాలార్ జంగ్ మొదటిసారి ముల్కీ నిబంధనలను ఏ సంవత్సరంలో రూపొందించాడు?**
1. 1878 2. 1868
3. 1858 4. 1856

**256. హైదరాబాద్ సంస్థానంలో 1857 సిపాయి తిరుగుబాటు ప్రభావాలను అణిచివేసిన ఘనత ఎవరికి దక్కింది?**
1. సైనిక జనరల్ లాయక్ అలీ
2. కల్నల్ డేవిడ్ సన్
3. మొదటి సాలార్ జంగ్
4. ఎవరూ కాదు

**257. 1857 భారత ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామ పరిణామాల వల్ల హైదరాబాద్ సంస్థానంలో ప్రధానంగా కలిగిన మార్పు ఏది?**
1. బ్రిటిష్ పాలన పరిమితమయ్యింది
2. మొదటి సాలార్ జంగ్ పూర్తి స్వతంత్రుడయ్యాడు
3. హైదరాబాద్ సంస్థానంపై బ్రిటిష్ రాణి ప్రత్యక్ష పాలన ప్రారంభమయ్యింది
4. ఏదీ కాదు

**258. 1857 సిపాయిల తిరుగుబాటు సమయంలో హైదరాబాద్‌లో బ్రిటిష్ రెసిడెంట్‌గా ఎవరు ఉన్నారు?**
1. కల్నల్ డేవిడ్‌సన్ 2. జనరల్ పాట్రిక్
3. జనరల్ మెట్‌కాఫ్ 4. ఎవరూ కాదు

**259. సాలార్ జంగ్ సంస్కరణలకు సంబంధించి కింది అంశాలను జత చేయండి?**
1. న్యాయ శాఖ ఏర్పాటు ఎ. 1867
2. వైద్య శాఖ ఏర్పాటు బి. 1862
3. అటవీ శాఖ ఏర్పాటు సి. 1886
4. ప్రజా పన్నుల శాఖ ఏర్పాటు డి. 1864
1. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
2. 1-డి, 2-సి,3-బి, 4-ఎ
3. 1-సి, 2-బి,4-ఎ, 4-డి
4. 1-బి, 2-సి, 3-డి, 4-ఎ

**260. ఇత్తెహాదుల్ ముస్లిమీన్‌కు చెందిన సాయుధ విభాగం ఏది?**
1. ముల్కీ లీగ్
2. జమియత్ రిఫాయమే నిజాం
3. రజాకార్లు 4. ఏదీ కాదు

**261. హైదరాబాద్ సంస్థానంలో వెలువడిన మొదటి తెలుగు పత్రిక?**
1. ఆంధ్రమాత 2. సరోజనీ విలాస్
3. విభూతి 4. భాగ్యనగర్

**262. అదిలాబాద్ జిల్లాలో గోండులు ఎవరి నాయకత్వాన బ్రిటిష్ అకృత్యాలను ఎదిరించారు?**
1. కుమ్రం భీం 2. చాకలి ఐలమ్మ
3. రాంజీ గోండ్ 4. వామన్ నాయక్

**263. బేగంపేట కుట్ర కేసు (1862)లో ప్రధాన నిందితుడిగా ఎవరిని పేర్కొన్నారు?**
1. రామారావు
2. వ్యాపారి కిషన్ లాల్
3. నానాసాహెబ్ 4. ఎవరూ కాదు

**264. హైదరాబాద్‌లోని బ్రిటిష్ రెసిడెంట్‌పై ఎవరి నాయకత్వాన దాడి జరిగింది?**
1. మౌల్వీ ఇబ్రహీం
2. తుర్రేబాజ్ ఖాన్
3. పట్వారీ రంగారావ్
4. రావ్ సాహెబ్ పీష్వా

**265. కింది తిరుగుబాట్లను వాటి ప్రదేశాలను సరిగా జత చేయండి?**
1. రంగారావు పట్వారీ తిరుగుబాటు ఎ. కౌలాస్
2. గోండుల తిరుగుబాటు బి. ఆదిలాబాద్
3. రోహిల్లాల పితూరీ సి. నిర్మల్, ఆదిలాబాద్
4. చింతాభూపతి, సన్యాసి భూపతి డి. గోల్కొండ ప్రాంతం
1. 1-డి, 2-సి,3-బి,4-ఎ
2. 1-సి, 2-డి,3-ఎ,4-బి
3. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
4. 1-బి, 2-ఎ, 3-డి, 4-సి

**266. కింద ఇచ్చిన రెండు వ్యాఖ్యల్లో ఒకటి ప్రతిపాదన (ఎ) రెండోది కారణం(ఆర్). వీటిని దృష్టిలో పెట్టుకుని సరైన జవాబును గుర్తించండి?**
**ప్రతిపాదన (ఎ):** 1857 సిపాయిల తిరుగుబాటుకు కొనసాగింపుగా హైదరాబాద్ సంస్థానంలో జరిగిన బ్రిటిష్ వ్యతిరేక తిరుగుబాటుగా బేగంబజార్ కుట్ర కేసు ప్రసిద్ధి చెందింది
**కారణం(ఆర్):** బ్రిటిష్ రెసిడెంట్ డేవిడ్‌సన్ ఆదేశం మేరకు దివాన్ మొదటి సాలార్‌జంగ్ బ్రిటిష్ వ్యతిరేక తిరుగుబాట్లను తీవ్రంగా అణిచివేశాడు.
1. (ఎ), (ఆర్) రెండూ సరైనవే, (ఆర్) (ఎ)కు సరైన వివరణ
2. (ఎ), (ఆర్) రెండూ సరైనవే, (ఆర్) (ఎ)కు సరైన వివరణ కాదు
3. (ఎ) సరైనది, (ఆర్) తప్పు
4. (ఎ) తప్పు, (ఆర్) సరైనది



**267. నానా సాహెబ్ ఎక్కడ జరిగిన తిరుగుబాటుకు నాయకత్వం వహించాడు?**
1. కాన్పూర్ 2. లక్నో
3. ఔరంగాబాద్ 4. హైదరాబాద్

**268. కింది వాటిని జతపరచండి.**
1. మూసీ నది వరదలు ఎ. 1883
2. ముల్కీ ఉద్యమం బి. 1902
3. చాందా రైల్వే పథకం ఆందోళన సి. 1908
4. బీరార్ శాశ్వత ఒప్పదం డి. 1888
1. 1-సి, 2-డి, 3-ఎ, 4-బి
2. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
3. 1-బి, 2-ఎ, 3-సి, 4-డి
4. 1-డి, 2-సి, 3-బి, 4-ఎ

**269. పిండారీలను, దొంగతనాలను అణిచివేయడానికి మొదటి సాలార్‌జంగ్ ఏర్పాటు చేసిన పోలీస్ దళం?**
1. మహాకాయ్-ఇ-కొత్వాలి
2. నిజాం ఫోర్స్
3. నిజామత్ 4. సోవర్స్

**270. హైదరాబాద్‌లో ధూల్‌పేట అల్లర్లుగా ప్రసిద్ధికెక్కిన హిందూ-ముస్లిం గొడవలు ఏ సంవత్సరంలో జరిగాయి?**
1. 1936 2. 1938
3. 1940 4. 1941

**271. కింద ఇచ్చిన రెండు వ్యాఖ్యల్లో ఒకటి ప్రతిపాదన (ఎ)రెండోది కారణం(ఆర్). వీటిని దృష్టిలో పెట్టుకుని సరైన జవాబును గుర్తించండి?**
**ప్రతిపాదన (ఎ):** మజ్లిస్ ఇత్తెహాదుల్ మొదటి అధ్యక్షుడైన బహదూర్ యార్ జంగ్ ప్రతి ముస్లిం ఒక రాజు అనే అనల్-ఇ-మాలిక్ (నేనే పాలకుడిని) ఉద్యమాన్ని ప్రారంభించాడు.
**కారణం (ఆర్):** హిందూ, ముస్లింల మధ్య సామరస్యం కోసం మందముల నర్సింగరావు- బహదూర్ యార్ జంగ్‌ల మధ్య ఐక్యతా చర్చలు జరిగాయి. వీటిని సింగ్-జంగ్ చర్చలు అంటారు. అయితే ఈ చర్చలు విఫలమయ్యాయి.
1. (ఎ), (ఆర్) రెండూ సరైనవే, (ఆర్) (ఎ)కు సరైన వివరణ
2. (ఎ), (ఆర్) రెండూ సరైనవే, (ఆర్) (ఎ)కు సరైన వివరణ కాదు
3. (ఎ) సరైనదే కాని (ఆర్) తప్పు
4. (ఎ) తప్పు (ఆర్) సరైనదే

**272. 'మా గుండెలో మా రాజ్యం' అని సగర్వంగా నినదించిన గిరిజన సాయుధ పోరాట నాయకుడు ఎవరు?**
1. సుద్దాల హనుమంతు
2. కుమ్రం భీం
3. గణపతి 4. ఎవరూ కాదు

**273. తెలంగాణలో తొలి భూ సంస్కరణ చట్టం ఏది?**
1. కౌలు వ్యవసాయ భూముల చట్టం
2. రక్షిత కౌలుదారు చట్టం
3. ఆసామి షక్మి చట్టం
4. మల్ గుజారీ ల్యాండ్ రెవెన్యూ చట్టం

**274. 1911లో ఏర్పాటు చేసిన 'మన సంఘం' లక్ష్యం?**
1. బాల్య వివాహాలను వ్యతిరేకించడం
2. జోగిని, మరళి, బసివి వ్యవస్థ నిర్మూలన
3. దళిత పిల్లల్లో విద్యా వ్యాప్తి
4. పైవన్నీ

**275. సాలార్ జంగ్ ఏర్పాటు చేసిన 4 సుభాలను ఉస్మాన్ అలీఖాన్ ఏ సంవత్సరంలో రద్దు చేశాడు ?**
1. 1923 2. 1925
3. 1927 4. 1929

**276. ఉస్మాన్ అలీఖాన్‌కు సంబంధించి సరైన వ్యాఖ్య/వ్యాఖ్యలను గుర్తించండి.**
1. హిందువులను ముస్లింలుగా మార్చడానికి ఏడో నిజాం ఉస్మాన్ అలీ ఖాన్ తబ్లీక్ కార్యక్రమాన్ని ప్రారంభించాడు
2. 1937లో టైమ్స్ మ్యాగజైన్ ఉస్మాన్ అలీఖాన్‌ను ప్రపంచ అత్యంత ధనవంతుల జాబితాలో మొదటి వ్యక్తిగా ప్రకటించింది
3. తమ రెండో కుమారుడు మొజంజా పేరు మీదే మొజంజాహీ మార్కెట్‌ను నిర్మించాడు
1. 1 2. 2, 3
3. 1, 2 4. 1, 2, 3

**277. ఏడో నిజాంకు సంబంధించి కింది అంశాలను జత చేయండి.**
1. ఉస్మాన్ అలీఖాన్ తల్లి ఎ. జహ్రున్నిసా బేగం
2. ఉస్మాన్ అలీఖాన్ మొదటి భార్య బి. దుల్హన్ పాషా బేగం
3. ఉస్మాన్ అలీఖాన్ మొదటి కోడలు సి. దుర్రే షెహ్వార్
4. ఉస్మాన్ అలీఖాన్ రెండో కోడలు డి. నీలోఫర్
1. 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
2. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
3. 1-బి, 2-ఎ, 3-డి, 4-సి
4. 1-సి, 2-డి, 3-ఎ, 4-బి

**278. ఉస్మాన్ సాగర్ (గండిపేట చెరువు) నిర్మాణానికి పట్టిన కాలం?**
1. 5 సంవత్సరాలు
2. 10 సంవత్సరాలు
3. 8 సంవత్సరాలు 4. 6 సంవత్సరాలు

**279. ఏడో నిజాం కాలంలో పరిశ్రమలు, స్థాపక సంవత్సరాలు జత చేయండి.**
1. అజంజాహీ మిల్స్ ఎ. 1946
2. కాగజ్ నగర్ కాగిత పరిశ్రమ బి. 1925
3. షాబాద్ సిమెంట్ ఫ్యాక్టరీ సి. 1934
4. హైదరాబాద్ ఆస్‌బెస్టాస్ డి. 1933
1. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
2. 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
3. 1-సి, 2-డి, 3-బి, 4-ఎ
4. 1-బి, 2-ఎ, 3-డి, 4-సి

**280. హైదరాబాద్ సంస్థానంలో ఉద్యోగులకు ప్రతి నెలా జీతాలు ఇచ్చే పద్ధతిని ప్రవేశపెట్టినవారు?**
1. మెట్‌కాఫ్
2. మొదటి సాలార్ జంగ్
3. రెండో సాలార్ జంగ్
4. మూడో సాలార్ జంగ్

**281. మీర్ ఆలం ఎవరి కాలంలో దివాన్‌గా పని చేశాడు?**
1. నిజాం అలీఖాన్ 2. అఫ్జలుద్దౌలా
3. నసీరుద్దౌలా
4. మూడో నిజాం సికిందర్‌జా

**282. కింది వాటికి సంబంధించిన వ్యక్తులను జత చేయండి.**
1. సోషల్ సర్వీస్ లీగ్ (1915) ఎ. వామనరావు నాయక్
2. హ్యూమానిటేరియన్ లీగ్ బి. భాగ్యరెడ్డి వర్మ
3. నిజాం ఆంధ్ర జన సంఘం సి. టేకుమాల రంగారావు
4. నిజాం ఆంధ్ర కేంద్ర జన సంఘం డి. మాడపాటి హనుమంతరావు
1. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
2. 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
3. 1-సి, 2-డి, 3-ఎ, 4-బి
4. 1-బి, 2-ఎ, 3-డి, 4-సి

**283. ఏ లక్ష్యంతో 'హ్యూమానిటేరియన్ లీగ్‌ను స్థాపించారు?**
1. ముల్కీల హక్కుల కోసం
2. హరిజనోద్ధరణ
3. వేతనాల పెంపు కోసం
4. ఏదీ కాదు

**284. కింది వాటిలో సరైన వ్యాఖ్య/వ్యాఖ్యలను గుర్తించండి?**
1. హైదరాబాద్‌లో వాక్ స్వాతంత్ర్యం, పత్రికా స్వాతంత్ర్యం కావాలని బట్లర్ కమిటీకి హైదరాబాద్ స్టేట్ రాజ్యాంగ సంస్కరణ సంఘం విజ్ఞప్తి చేసింది
2. హైదరాబాద్‌లో గణేశ్ ఉత్సవాలు నిర్వహించే లక్ష్యంతో హిందూ సోషల్ క్లబ్ ఏర్పాటు చేశారు
3. 1921లో హైదరాబాద్‌లో 'హిందూ సంస్కరణ సభ'ను కార్వే ఆధ్వర్యంలో నిర్వహించారు.
1. 1 2. 2 3. 2, 3 4. 1, 3

**285. 1935లో 'తెలంగాణ శాసనాలు' అనే పుస్తకాన్ని ప్రచురించిందెవరు?**
1. సురవరం ప్రతాపరెడ్డి
2. భాగ్యరెడ్డి వర్మ
3. ఆదిరాజు వీరభద్రరాజు
4. కొమర్రాజు లక్ష్మణరావు

**286. హైదరాబాద్‌లో గణేశ్ ఉత్సవాలను ప్రారంభించింది ఎవరు?**
1. ఆర్యసమాజ్ శాఖ
2. హిందూ సొసైటీ క్లబ్
3. నిజాం ఆంధ్ర జన సంఘం
4. సోషల్ సర్వీస్ లీగ్

**287. కింది వ్యాఖ్యలను పరిశీలించండి.**
1. నిజాంకు చెందిన దక్కన్ రేడియో అసత్య వార్తలు ప్రసారం చేస్తుండటంతో ఉద్యమకారులు భాగ్యనగర్ రేడియో స్టేషన్‌ను ఏర్పాటు చేసి ప్రజలకు ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందించి ఉత్సాహాన్ని నింపారు
2. భాగ్యనగర్ రేడియో స్టేషన్‌ను పాగా పుల్లారెడ్డి ఏర్పాటు చేశారు
3. భాగ్యనగర్ రేడియో ప్రసారాలను ప్రజలకు అందించడంతో దక్కన్ రేడియోను నిజాం రద్దు చేశాడు
**సరైన వాఖ్య/వాఖ్యలను గుర్తించండి.**
1. 1, 3 2. 3 3. 1, 2 4. 2, 3

### సమాధానాలు

| | | | |
|---|---|---|---|
| 255. 2 | 256. 3 | 257. 3 | 258. 1 |
| 259. 4 | 260. 3 | 261. 2 | 263. 1 |
| 264. 2 | 265. 3 | 266. 2 | 267. 1 |
| 268. 1 | 269. 3 | 270. 2 | 271. 2 |
| 272. 2 | 273. 4 | 274. 2 | 275. 1 |
| 276. 4 | 277. 2 | 278. 3 | 279. 3 |
| 280. 2 | 281. 4 | 282. 1 | 283. 2 |
| 284. 4 | 285. 3 | 286. 1 | 287. 3 |

సత్యప్రకాశ్
ఏకేఆర్ స్టడీసర్కిల్
వికారాబాద్